- గృహమందుగానీ, ఖాళీ స్థలమందుగానీ వాయువ్యము మెరక కల్గియున్నట్లైతే వంశవృద్ధి, ఐశ్వర్యము సకల సుఖాలు కలుగుతాయి.
- పూజాగదికి ఎప్పుడూ రెండు తలుపులుండేలా చూడాలని ఈ గదికి తప్పనిసరిగా గడప ఉండాలని వాస్తు నిపుణులు అంటున్నారు.
- పడక గదిలో ఓ మూలను పూజకు కేటాయిస్తే వెంటనే అక్కడ నుంచి మార్చాలి. పూజ కోసం కేటాయించిన ప్రాంతం శుద్ధంగా ఉండేలా చూసుకోవాలి.
- గృహారంభం, స్తంభ, ప్రతిష్ట చేయడానికి సోమ, బుధ, గురు, శుక్రవారాలు ఉత్తమం.
- వీలైనంతవరకు రెండు లేదా మూడు పటాలను మాత్రమే పూజ గదిలో ఉంచాలి. అంతేకానీ సన్నిహితులు, బంధువులు ఇచ్చిన చిన్న దేవుళ్ళ ఫోటోలతో పూజామందిరాన్ని నింపడం మంచిది కాదని పెద్దల మాట.
- ఇతరుల ఇళ్ళలోని వాడకం నీరు, మన ఇంటి ఆవరణలోనికి ప్రవేశించడం మంచిది కాదు.
- తూర్పు, ఈశాన్య దిశలో పొడవైన వృక్షాలు ఉంటే ప్రతికూల శక్తులు ప్రభావం చూపుతాయి. పత్తి, తాటిచెట్టులను కూడా ఇంటి ఆవరణలో ఉంటే అశుభమని భావిస్తారు. కుండీల్లో పెంచుతున్న మొక్కలను ఇంటికి ఉత్తర, తూర్పు దిక్కులోని గోడలపై ఉంచరాదు.
- పశ్చిమ ప్రహారీ గోడకు అత్యవసరమనుకుంటే తప్పగూళ్ళు ఉంచరాదు.
- ఆగ్నేయాన వంటగది ఉండాలి. లేత ఎరుపు, నారింజ, గులాబీ రంగులు సూచించే కలర్స్ వేస్తే మంచిది.

- ఇంటిని చిమ్మే చీపురు శనీశ్వరుని ఆయుధం. అందుచేత గోడకు ఆనించేటప్పుడు చీపురు హ్యాండిల్ పైకి మాత్రమే పెట్టి ఉంచటం శుభకరం.

- విసన కర్ర ఆకారములో ఉన్న స్థలం ఎటువంటి ఆస్తిమంతులనయినా ఆర్థికంగా అణగారిపోయేలా చేస్తుంది.

- గృహం లోపల ప్రతిధ్వనులు కలుగరాదు. అది ఆ గృహంలో నివశించువారికి ఆయుర్దాయ క్షీణత.

- ఫిష్ అక్వేరియం ఇంటిలోని చెడును బయటకు పంపించి నిర్మలమైన వాతావరణం కలిగించేందుకు సహాయం పడుతుంది.

- మనీ ప్లాంట్ ఇంట్లో వుంచడం ద్వారా ఆర్థిక ఇబ్బందులు వుండవు. ఈ మొక్క అదృష్టాన్ని ఇస్తుందని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు.

- క్రిస్టల్స్‌ని కిటికీలు, తలుపులు, మెట్లు, మూలల్లో వేలాడతీయండి. ఇవి నెగటివ్ ఎనర్జీని రాకుండా చేస్తాయి.

- ఒక గృహాన్ని భాగాలుగా విభజించి ఉంచుకోక, ఎవరికి వారే గృహ నిర్మాణం చేసుకోవడం అందరికీ శ్రేష్టం.

- దక్షిణదిశలో సింహద్వారమునకు ఎదురుగా నిలువువీధి వున్నచో ఇబ్బందులు తప్పవు.

- కూరగాయల మొక్కలని ఈశాన్య దిశలో కాకుండా ఇంటి ఆవరణలో ఎక్కడైనా పెంచుకోవచ్చు. ఇంటి ఆవరణలో తూర్పు దిశలో రావిచెట్టు, పడమరలో మర్రి చెట్టు, ఉత్తరంలో మేడి చెట్టు, దక్షిణంలో జువ్విచెట్టును పెంచరాదు.

- ఇంట్లో ఎప్పుడూ తూర్పు ముఖంగానే వంట చేయాలి.

- లాగుడు బండి ఆకారంలో ఉండే స్థలం ఆర్థిక పతనానికి దారి తీస్తుంది.
- వినాయకుడి బొమ్మ తప్పకుండా ఇంట్లో లేదా ఆఫీసులో వుండాలి. వాస్తు ప్రకారం వినాయకుడి విగ్రహం లేదా ఫోటోని పెట్టుకోవడం వల్ల. పాజిటివ్ ఎనర్జీ మరింత పెరుగుతుంది.
- కొత్తగా కట్టే ఇంటిని కొత్త కలపతో కట్టినచో సర్వ సౌఖ్యాలు కలుగును.
- తులసి కోటను చుట్టూ తిరిగే విధంగా తప్పకుండా స్థలం ఉంచుకోవాలి. వీటిని ప్రహరీ గోడలకు ఆనించి నిర్మించకూడదు. ఉత్తర వాయవ్యంలో లేదా తూర్పు వాయవ్యంలో తులసి కోటను అమర్చాలనుకుంటే నేల ఎత్తుకంటే కాస్త తక్కువగా ఉండేటట్టు చూసుకోవాలి.
- ఉత్తర దిశలో గృహమందుగానీ, ఖాళీ స్థలమందు గానీ ఉత్తర దిశ మెరక కలిగివున్నట్లైతే గౌరవభంగము, ఐశ్వర్యనాశనము, సంతానారిష్టము కలుగగలవు.
- పడమర దిక్కున బెడ్ రూమ్ ఏర్పాటు చేసుకోవచ్చు. అలాగే కిటికీలు గోడ అంచుకు బయటైనా, లోపలైనా లేదా మధ్యలోనైనా పెట్టుకోవచ్చు.
- గృహ నిర్మాణానికి బుధ, గురు, శుక్రవారాలు ఉత్తమం. మాఘం వైశాఖం, కార్తీక మాసాలు మంచివని పంచాంగ నిపుణులు అంటున్నారు. విదియ, తృతీయ, పంచమి, సప్తమి, ఏకాదశి, త్రయోదశి తిథులు మంచివి.
- ఇంటి లోపలికి వచ్చే ప్రధాన ద్వారంపైన లోపలివైపు గోడపైన లక్ష్మీదేవి చిత్ర పటాన్ని ఉంచండి. మనం బయటకెళుతున్నప్పుడు లక్ష్మీ దేవి లోపలికి వస్తుందని విశ్వాసం
- మీ ఇంటి ద్వారాలు, కిటికీలు సరిసంఖ్యలో కాకుండా బేసి సంఖ్యలో ఉంటే వెంటనే మార్పు చేయాల్సిందేనని వాస్తు నిపుణులు అంటున్నారు.

- ఇంటికి సింహద్వారం కాక ఇంకొక ద్వారం ద్వారా రాకపోకలకు అవకాశం ఉన్నప్పటికీ, సింహద్వారాన్నే రాకపోకలకు వాడాలి.

- ఇంటి విస్తీర్ణం చేసిన విధానం దాని పిల్లర్స్‌ను బట్టి స్విమ్మింగ్ ఫూల్ ఇంటి కింద వేయడం కుదరదు. ముఖ్యంగా వాస్తుశాస్త్రం ప్రకారం నీటి గుంట మీద గృహం నిర్మించకూడదని శాస్త్రంలో చెప్పబడింది.

- రెండు చిన్నపాటి గిన్నెలను తీసుకుని అందులో ఉప్పును నింపి. ఈశాన్య దిశలో ఉంచాలి. ఇలా చేస్తే నెగటివ్ ఎనర్జీ మాయమై, పాజిటివ్ ఎనర్జీ వస్తుందట.

- పిల్లలు చదువుకునేటప్పుడు ఉత్తరము లేదా తూర్పు ముఖముగా కూర్చోవడం మంచిది.

- తూర్పు-పడమర-దక్షిణ దిశలలో *3* సింహద్వారాలుంటే సౌఖ్యలోపం, తూర్పు-ఉత్తర-దక్షిణాలలో సంపద, ఉత్తర-పశ్చిమాలలో కీర్తి వృద్ధి, తూర్పు-ఉత్తర-పశ్చిమాలు కీర్తి సంపదలు చేకూరుతాయి.

- స్థలములోని నాలుగు భుజములు హెచ్చుతగ్గులుగా ఉన్నా, నాలుగు భుజాల కంటే ఎక్కవ భుజాలు కలిగి ఉన్న స్థలం అశుభాలను కలిగిస్తుంది.

- గృహనిర్మాణం సమయంలో పడకగదిని నైరుతి మూలలో నిర్మించడం జరుగుతుంది. అలా నిర్మిస్తేనే గృహంలోని వారికి శుభం కల్గుతుంది.

- మేడ మీద, మెట్ల మీద పిట్ట గోడలు కట్టకుండా ఆపకూడదు. బయట ద్వారాలకు తలుపులు పెట్టకుండా ఆపనే కూడదు.

- దక్షిణదిశలో దక్షిణ అభిముఖముగా వంటచేయరాదు. గృహమునకు కిటికీలు, వెంటేలేటర్లు దక్షిణదిశలో వుండకూడదు. దక్షిణపుగదిలో ఉన్న దేవుని ఫోటోలు ఉత్తరాభిముఖముగా నుండి పూజలు చేయకూడదు.

- ఆది, బుధ, గురువారాలు కాక మిగిలిన వారాలలో ఇంట్లో పడమర దిక్కుగా శకునం కలిగిన అనుకూలత్వం, నూతనవస్త్రప్రాప్తి

- ఇంట వాస్తు దోషాలు తొలగాలంటే శుక్రవారం పూట ఇంటి ప్రధాన ద్వారం వద్ద స్వస్తిక్ గుర్తు గల రంగవల్లికలు వేయించాలి. రంగోలీలు వేసేటప్పుడు స్వస్తిక్ గుర్తు వేసి ఎవరూ తొక్కనీయకుండా జాగ్రత్తపడాలి. ఇలా చేస్తే ఆ ఇంట వున్నవారు అనారోగ్యాల బారినపడరట.

- బీరువాను ఉత్తర వాయువ్యంలో ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే వాయువ్యం చంద్రునిది. చంద్రుడు ధనప్రవాహానికి అధిపతి కనుక డబ్బు, నగలు భద్రపరుచుకునే బీరువా ఉత్తర వాయువ్యంలో అంటే పశ్చిమానికి, ఉత్తరానికి మధ్యలో ఉండే మూలన ఉంచాలని వాస్తు శాస్త్రం చెబుతోంది.

- ఇంట్లోవారు మిమ్మల్ని విమర్శించడం లేదా మీరు ఒకరిని విమర్శించడం లాంటివి జరిగితే మీ ఇంట్లో నెగటివ్ ఎనర్జీ ఉన్నట్టేనట

- వంట గదిలో నీళ్ల సింకు పొయ్యికి వీలైనంత దూరంలో గదికి ఈశాన్యంలో పెట్టాలి. వంటగదికి రెండు కిటికీలు పెట్టడం మంచి ఫలితాలు చేకూరుతాయని వాస్తు నిపుణులు అంటున్నారు.

- పశ్చిమ స్థలములో వాహనాలను పార్కింగ్ చేయుట శుభకరము. పశ్చిమ భాగములో ఇంటికంటే ఎక్కువ మెట్లు వుంటే శుభాలు కలుగుతాయి.

- రబ్బరు మొక్కలు, పాలు కారే మొక్కలను ఇంట్లో ఉంచకండి. వీటిని ఇంట్లో పెంచితే అనారోగ్య సమస్యలతో పాటు మానసిక ప్రశాంత ఏర్పడదని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

- తూర్పు సింహద్వార గృహమును దిక్సూచీ సహాయముతో ఈశాన్య దిశను చూసినట్లు నిర్మించినచో ఐశ్వర్యము, సంతానవృద్ధియు కలుగును. దక్షిణ సింహద్వార గృహం కేవలం దక్షిణాన్ని చూస్తున్నట్లు నిర్మించినచో ఐశ్వర్యం కలుగును.

- పడకగదిలో కంటికి ఎదురుగా వికృతమైన పటాలు, చిలకకొయ్యలు, స్తంభాలు ఇతర అవరోధాలు లేకుండా జాగ్రత్తగా వహించాలని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

- చతురస్ర, దీర్ఘచతురస్ర ఆకారాల్లోనే కాకుండా నిర్మాణానికి పరిమితంలేని విధంగా ఇళ్లు ఉంటే అశుభ ఫలితాలు తటస్థిస్తాయని వాస్తు నిపుణులు అంటున్నారు.

- ఉత్తరం: ఐశ్వర్య, భోగ భాగ్య కారకుడు. సకల సంపత్కరుడు. ధనాధిపతి. కుబేరుడు

  ఈశాన్యం: ఈశాన్య దిక్పతి. మృత్యుంజయుడు. సకల శుభకారకుడు. వంశోద్ధీపకుడు - శివుడు.

  తూర్పు: క్షత్రియ సంభవుడు. దర్పం కీర్తి కారకుడు. రాజస గుణాధిక్యత కలవాడు. ఇంద్రుడు.

  వాయవ్యం: అస్తిరత్వం ఎక్కువ. చంచలబుద్ధి. స్థాన భ్రష్టత్వం కలిగించే గుణం కలవాడు వాయుడు.

**పశ్చిమం:** పాశంతో బంధించి, పురుషులకు తక్కువ సామర్థ్యాన్ని ఇచ్చేవాడు. వరుణుడు.

**ఆగ్నేయం:** దురహంకారి. సర్వదగ్ధ సమర్థుడు. ధన లేమి కారకుడు రోగ కారకుడు కూడా అగ్నే.

**దక్షిణం:** మృత్యు కారకుడు. వినాశకుడు. దరిద్ర కారకుడు. సమపర్తి. ధనహీనుడు యముడు.

**నైరుతి:** నర వాహనుడు. రాక్షసుడు. పీడాకారకుడు. రక్తపాన మత్తుడు. హింసాకారకుడు నైర్పతి.

పై ఎనిమిది దిక్కుల్లో తొలి మూడు దిక్పాలకులు శుభ కారకులు. అదే వరుస క్రమంలో ఒకరినిమించి మరొకరు *(4 నుంచి 8)* వరకు అశుభ కారకులు అని వాస్తు నిపుణులు అంటున్నారు.

- పనిచేయని వస్తువులు, పగిలిన గడియారాలు, టెలిఫోన్, రేడియో, మిక్సర్ వంటివి ఇంట్లో ఉంటే వాటిని వెంటనే తొలగించండి. ఇవి ఇంట్లోకి నెగటివ్ ఎనర్జీని ఆహ్వానిస్తాయని వాస్తు నిపుణులు అంటున్నారు.
- తూర్పు దిశన రెండు గేట్లు పెట్టాలనుకుంటే తూర్పు ఈశాన్యంలో పెద్దగేటు, తూర్పు ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు, ఉత్తరం ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.
- విసన కర్ర ఆకార స్థలం... ఎటువంటి ఆస్తిమంతుల్నైనా ఆర్థికంగా అణగారిపోయేలా చేస్తుంది.

- మెట్లను "ఎల్" ఆకారంలో ఉండే విధంగా నిర్మించాలనుకునే వారు ముందు తూర్పు నుండి పడమరకు గానీ, లేదా ఉత్తరం నుండి దక్షిణానికి గానీ ఎటువైపుకైనా నిర్మించుకోవచ్చు.

- స్థలములోని నాలుగు భుజములు హెచ్చుతగ్గులుగా ఉన్నా, నాలుగు భుజాల కంటే ఎక్కవ భుజాలు కలిగి ఉన్న స్థలం అశుభాలను కలిగిస్తుంది.

- దేవుడిని వాయువ్యము భాగములో పశ్చిమ గోడకు ఆనుకొని చెక్క పలక వేసుకొని దీపారాధన చేసుకోవచ్చు.

- బాత్‌రూమ్‌లు, టాయిలెట్‌లు చాలా వ్యతిరేక శక్తిని ఉద్గారిస్తాయి. అందువలన వాటిని అన్నివేళలా మూసి ఉంచడం మంచిది.

- ఇంటి ప్రధాన ద్వారాన్ని యజమాని పేరును, ఆయన నక్షత్రాన్ని బట్టే, ఇంటిని వాస్తు ప్రకారం నిర్మించుకోవాలి.

- ఆగ్నేయంగా ఉండి తూర్పు, ఈశాన్యం పెరిగి ఉంటే ఆ స్థలాన్ని కొనడం శుభఫలాన్నిస్తుంది. యజమానికి పేరు ప్రతిష్టలు, సంతానం, మంచి అభివృద్ధిలోకి వస్తారు.

- ఇంట్లో బోరింగ్ లేదా బావి తప్పుడు దిశలో ఉంటే. బోరింగ్‌కు నైరుతి దిశలో పంచముఖి హనుమాన్ చిత్రపటాన్ని ఉంచితే సరిపోతుంది.

- తూర్పు గోడలోనే దేవుని గూడును ఏర్పాటు చేసుకోవటం మంచిది. ఈశాన్య మూలలో దేవుని మందిరాలు నిర్మించడం చేయకూడదు. దీనివలన ఈశాన్య మూల మూతపడడం శుభదాయకం కాదు.

- ప్రత్యేకంగా పూజగదిని ఏర్పాటు చేసుకోలేని పక్షంలో తూర్పువైపు గల గోడలోనే పూజ అలమరను అమర్చుకోవడం శుభప్రదమని వాస్తు చెబుతోంది.

- యజమాని వాయువ్యములో బల్లవేసుకొని తూర్పుకు చూస్తూ కూర్చోవాలి. మీకు అవసరమనుకుంటే ఉత్తరమునకు కూడా చూస్తూ కూర్చోవచ్చు.

- వాస్తు ప్రకారం గృహ నిర్మాణంలో అన్ని అంశాలను క్షుణంగ్గా పరిశీలిస్తున్నప్పటికీ... నేల విషయానికి వచ్చే సరికి పెద్దగా శ్రద్ధ వహించరు. అయితే నేలను కూడా ఇంటినిర్మాణానికి వాస్తు ప్రకారం ఎంచుకోవాలని వాస్తు శాస్త్ర గ్రంథాలు చెబుతున్నాయి.

- మీ స్థలంలోని ప్రతి దిశను తొమ్మిది భాగాలుగా విభజించుకోండి. తూర్పువైపున ఉండే తొమ్మిది భాగాలలో ఈశాన్యం వైపు ఉన్న రెండు భాగాలను తూర్పు-ఈశాన్యంగా గుర్తు చేసుకోవాలి. ఆలాగే ఆగ్నేయం దిశగా ఉన్న రెండు భాగాలను తూర్పు ఆగ్నేయంగా గుర్తుపెట్టుకోవాలి. మిగిలిన ఐదు భాగాలను తూర్పు భాగాలుగా ఉంచుకోవాలి.

- ఉత్తరం వైపు ఉండే స్థలాన్ని ఈశాన్యం వైపు నుండి రెండు భాగములుగా విభజించి ఉత్తర - ఈశాన్యంగాను గుర్తంచాలి. అలాగే వాయువ్యం వైపు ఉన్న రెండు భాగాలను ఉత్తర-వాయువ్యంగా గుర్తించాలి. మిగిలిన భాగాలను ఉత్తర భాగాలుగా గుర్తించాలి.

- పడమర వైపు ఉన్న స్థలంలో వాయువ్యం దిశగా ఉండే రెండు భాగాలను పడమర - వాయువ్యంగా గుర్తించాలి. నైరుతి వైపు ఉండే రెండు భాగాలను పడమర - నైరుతిగా గుర్తు పెట్టుకోవాలి. అన్ని భాగాలలాగానే ఇందులో కూడా మిగిలిన ఐదు భాగాలను పడమర భాగాలుగా గుర్తించాలి.

- పూజగదిలో సిమెంటు పలకలు లేదా చెక్కతో చేయించిన పలకలమీద దేవుని పటాలు పెట్టుకోవాలి.

- తూర్పు దిశకు చూస్తూ ప్రార్థన చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. తూర్పు తిరిగి ప్రార్థన చేయడం వీలు కానప్పుడు ఉత్తరం తిరిగి చేయవచ్చు.

- ఇంటిలో చోటుచేసుకున్న మంచి, చెడులు ఆ ఇల్లు పోడవు, వెడల్పులపై ఆధారపడి ఉంటాయని వాస్తు శాస్త్రం చెబుతోంది.

- *43* అడుగుల పొడవు, *43* అడుగుల వెడల్పుతో ఇల్లు కట్టుకున్నట్లైతే ఆ ఇంటిలో నివసించే వారు ఎల్లవేళల కష్టాలు, కడగల్లతో జీవితాన్ని సాగించాల్సి ఉంటుంది.

- *44* అడుగుల పొడవు, *44* అడుగుల వెడల్పుతో ఇంటిని నిర్మించినట్లైతే ఆస్తి నష్టం కలగడమే కాకుండా, ఆ ఇంటికి కష్టాలు వెన్నంటే ఉంటాయని వాస్తు శాస్త్ర గ్రంధాలు తెలుపుతున్నాయి.

- *42* అడుగుల పొడవు, *42* అడుగుల వెడల్పుతో ఇల్లు కట్టినట్లైతే ఆ ఇల్లు ఉత్సాహవంతమైన జీవితాన్ని అందిస్తుంది. ఎల్లవేళలా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసేందుకు దోహదపడుతుంది.

- మేడపైకి మెట్లు నిర్మించేటపుడు ఒక వరుస మెట్లను. తూర్పు నుండి పడమరకు లేదా, ఉత్తరం నుండి దక్షిణానికి ఎక్కే విధంగా నిర్మించాలి.

- స్విచ్‌బోర్డు పశ్చిమ గోడకు ఆనుకొని వాయువ్య భాగములో వేసుకోవాలి.

- గృహారంభం ఈశాన్యంలోనే చెయ్యాలని, వేరే చోట్ల చేయడం సరికాదని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు.